నేటి బీఆర్ఎస్ ధర్నాను విజయవంతం చేయండి

మూసాపేట,ఆగస్టు 21: దేవరకద్రలో గురువారం ఉదయం 10గంటలకు జరుగనున్న రైతు ధర్నాను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులను కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ రుణమాఫీ వర్తించని రైతులు ఉంటే ధర్నాకు స్వచ్ఛందంగా హాజరుకావాలని కోరారు. బీఆర్ఎస్ శ్రేణులు రుణమాఫీ కాని వారిని గుర్తించి ధర్నాకు తీసుకురావాలన్నారు.

మరికల్, ధన్వాడ..

మరికల్,/ధన్వాడ, ఆగస్టు 21: నారాయణపేట జిల్లా కేంద్రంలో జిలా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎస్.ఆర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నాకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున తరలిరావాలని మరికల్, ధన్వాడ మండలాల బీఆర్ఎస్ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, తిరుపతయ్య బుధవారం ప్రకటనలో కోరారు. రూ.రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించి, కొందరికే అందించి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ, రైతులందరికీ రుణమాఫీ చేయాలని బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు ఈ కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు.

మక్తల్..

మక్తల్, ఆగస్టు 21: మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం మక్తల్‌లో ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నామని బీఆర్ఎస్ మక్తల్ పట్టణ అధ్యక్షుడు హన్మంతు బుధవారం తెలిపారు. నియోజకవర్గంలోని రైతులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

మాగనూర్..

మాగనూర్, ఆగస్టు 21: మక్తల్ అంబేద్కర్ చౌరస్తాలో నేడు నిర్వహించే బీఆర్ఎస్ రైతు ధర్నాకు మండలంలోని రైతులు, పార్టీ శ్రేణులు తరలివచ్చి విజయవంతం చేయాలని మాగనూర్ మండల అధ్యక్షుడు ఎల్లారెడ్డి బుధవారం ప్రకటనలో కోరారు.

జడ్చర్ల..

జడ్చర్ల, ఆగస్టు 21: షరతులు లేకుండా రైతులందరికీ రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం జడ్చర్ల తాసీల్దార్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహాధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు పార్టీ జడ్చర్ల మండల అధ్యక్షుడు రఘుపతిరెడ్డి తెలిపారు. గురువారం ఉదయం 10.30గంటలకు ధర్నాలో మాజీ మంత్రి లక్ష్మారెడ్డి పాల్గొంటారని, జడ్చర్ల మండలం మున్సిపాలిటీ కౌన్సిలర్లు, తాజామాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, పార్టీశ్రేణులు హాజరుకావాలని రఘుపతిరెడ్డి కోరారు.

నవాబ్‌పేట..

నవాబ్‌పేట, ఆగస్టు 21: రైతులందరికీ రుణమాఫీ చేయాలని గురువారం ఉదయం 10గంటలకు నవాబ్‌పేట తాసీల్దార్ కార్యాలయ ఆవరణలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టనున్న ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల అధ్యక్షుడు మాడెమోని నర్సిములు కోరారు. మండలంలోని నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని కోరారు.

ధర్నాను విజయవంతం చేయండి

నారాయణపేట, ఆగస్టు 21: ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం జిల్లా కేంద్రంలోని సత్యనారాయణ చౌరస్తా వద్ద ఉదయం 10గంటలకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపడుతున్నట్లు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రాజేందర్‌రెడ్డి బుధవారం ప్రకటనలో తెలిపారు. పార్టీశ్రేణులు, రైతులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నిబద్ధతతో బోధించాలి

- నారాయణపేట కలెక్టర్ సిక్తాపట్నాయక్

మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తాపట్నాయక్

నారాయణపేట టౌన్, ఆగస్టు 21: ప్రభుత్వ పాఠశాలల్లో నియమించిన అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లు విద్యార్థుల సామర్థ్యాలు మెరుగుపడేలా నిబద్ధతతో బోధించాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ సూచించారు. బుధవారం పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలన్నారు. తరగతి గదుల్లో మెరుగైన ప్రమాణాల సాధనకు ఈ శిక్షణ సోపానం కావాలన్నారు. ఇన్‌స్ట్రక్టర్లకు కావలసిన పూర్తి సహకారాన్ని అందించాలని ఏఎమ్‌వోకు సూచించారు. ఇందు కోసం జిల్లాలో పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకోవాలన్నారు. ఈ శిక్షణలో ఫోనిక్స్ కార్యక్రమం, ఎఫ్ఎల్ఎన్, న్యాస్ సంసిద్ధత, క్లాస్ రూం మేనేజ్‌మెంట్, చైల్డ్ సెంట్రిక్ టీచింగ్ టూల్స్, పెడగాజీ తదితర అంశాలపై శిక్షణ అందజేశారు. కార్యక్రమంలో డీఈవో అబ్దుల్ ఘనీ, ఏఎమ్‌వో విద్యాసాగర్, రిసోర్స్ పర్సన్‌లు పాల్గొన్నారు.

సీవీఆర్‌కు ఘన నివాళి

- మెగా రక్తదాన శిబిరం
- ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ

చిన్నపిల్లల దవాఖానలో ఫ్యాన్‌లు వితరణ చేస్తున్న ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

నారాయణపేటటౌన్, ఆగస్టు 21: స్వర్గీయ చిట్టెం వెంకటేశ్వర్ రెడ్డి 58వ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని కొత్తగంజ్ వద్ద ఉన్న చిట్టెం వెంకటేశ్వర్‌రెడ్డి విగ్రహానికి మాజీ డీసీసీ అధ్యక్షుడు శివకుమార్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి తనయులు ఎమ్మెల్యే పర్ణికరెడ్డి, టీపీసీసీ సభ్యులు అభిజయ్‌రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సీవీఆర్ బంగ్లాలో లయన్స్ క్లబ్, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరం ప్రారంభించి వారి తండ్రి జ్ఞాపకార్థం ఎమ్మెల్యే సైతం రక్తదానం చేశారు. అదేవిధంగా ప్రభుత్వ జనరల్ దవాఖాన, చిన్న పిల్ల ల దవాఖానలో రోగులకు పండ్లు, దుప్పట్లు పంపిణీ చేశారు.

రక్తదాన శిబిరాన్ని పరిశీలిస్తున్న శివకుమార్‌రెడ్డి

ప్రభుత్వ బాలసదనం లో(అనాథ ఆశ్రమంలో) విద్యార్థులకు చెప్పులు పంపిణీ చేసి అన్నదానం చేశారు. అలాగే కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు, కౌన్సిలర్ సలీం ప్రభుత్వ చిన్నపిల్లల దవాఖానలో ఎమ్మెల్యే చేతుల మీదుగా ఫ్యాన్లను వితరణ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అనసూయ చంద్రకాంత్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బండి వేణుగోపాల్, పట్టణ అధ్యక్షుడు సలీం, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రవీందర్‌రెడ్డి, కౌన్సిలర్లు రాజేశ్వరి శివరాంరెడ్డి, జొన్నల అనిత సుభాష్, నారాయణమ్మ వెంకట్రాములు, వరలక్ష్మీ కార్తీక్, సీనియర్ నాయకులు శివారెడ్డి, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడుల్లోనే మెరుగైన విద్య

- విద్యార్థులకు బూట్లు పంపిణీ చేసిన జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

కారుకొండలో విద్యార్థులకు బూట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

నవాబ్‌పేట, ఆగస్టు 21: ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు మెరుగైన విద్య అందుతున్నదని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి అన్నారు. మండలంలోని కారుకొండ, యన్మన్‌గండ్ల ఉన్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం బూట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగానే ఆయా పాఠశాలల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న నిరుపేద విద్యార్థులు బూట్లు కొనలేని పరిస్థితుల్లో ఉన్నందున తన సొంత నిధులతో అందిస్తున్నట్లు తెలిపారు.

కారుకొండ, యన్మన్‌గండ్ల పాఠశాలల్లో అదనపు గదుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జీహెచ్ఎంలు దశరథ్‌నాయక్, వనజ, నాయకులు నర్సింహాచారి, భూపాల్‌రెడ్డి, హమీద్, ఖాజా, రాజశేఖర్, ఆంజనేయులు, భాస్కర్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

చిట్టెం నర్సిరెడ్డి విగ్రహ పునఃప్రతిష్ఠ పనుల పరిశీలన

మక్తల్, ఆగస్టు 21: మక్తల్ ఎమ్మెల్యే కీర్తిశేషులు స్వర్గీయ చిట్టెం నర్సిరెడ్డి విగ్రహ పునఃప్రతిష్ఠాపన పనులను మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి బుధవారం సాయంత్రం పరిశీలించారు. ఈనెల 26న ప్రారంభోత్సవం ఉంటుందని తెలిపారు.

మక్తల్ చెరువుకట్టపై పనులను పరిశీలిస్తున్న చిట్టెం రామన్న

చికిత్స పొందుతూ యువకుడి మృతి

దేవరకద్ర, ఆగస్టు 21: దవాఖానలో చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందినట్లు ఎస్సై నాగన్న తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు.. మంగళవారం మండలంలోని బల్సుపల్లికి చెందిన హన్మంతు(36) దేవరకద్ర పట్టణ సమీపంలో ఆగిఉన్న డీసీఎంను ఢీకొని గాయపడ్డ యువకుడిని జిల్లా దవాఖానకు తరలించారు. ఆరోగ్యం క్షీణించడంతో వైద్యుల సలహాతో హైదరాబాద్ ఉస్మానియాకు తరలించగా, చికిత్స పొందుతూ గురువారం తెల్లవా రుజామున మృతి చెందాడని ఎస్సై తెలిపారు.

మహిళ అదృశ్యం: కేసు నమోదు

జడ్చర్ల, ఆగస్టు 21: జడ్చర్ల మున్సిపాలిటీ వెంకటేశ్వరకాలనీలో నివాసం ఉంటున్న వివాహిత నేనావత్ మధులత(19) అదృశ్యమైనట్లు బుధవారం ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. బషీరాబాద్ మండలం కొత్లాపూర్‌తండాకు చెందిన నేనావత్ మధులత, భర్త భీంజి బతుకుదెరువు కోసం జడ్చర్లకు వచ్చారు. పోలేపల్లి సెజ్‌లోని హెటిరో ఫార్మాకంపెనీలో భీంజి పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో భీంజి ఈనెల 20న మంగళవారం రాత్రి 9.15గంటల సమయంలో పనికి వెళ్లి, బుధవారం ఉదయం 7.30గంటల సమయంలో ఇంటికి రాగా భార్య కనిపించలేదు. ఎంత వెతికినా ఆచూకీ లేకపోవడంతో మధులత తల్లి దేవి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-325792-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

యూరియా కొరత రానివ్వొద్దు

మక్తల్, ఆగస్టు 21: రైతులకు యూరియా కొరత లేకుండా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని బీజేపీ మాజీ ఎంపీటీసీ బాల్‌రాంరెడ్డి కోరారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ యురియా పంపిణీలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఎక్కువ ధరకు యూరియాను విక్రయిస్తున్నా వ్యవసాయ శాఖ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు.

ఘనంగా వృద్ధుల దినోత్సవం

మక్తల్, ఆగస్టు 21: జాతీయ వృద్ధుల దినోత్సవాన్ని బుధవారం మక్తల్‌లో విశ్రాంత ఉద్యోగులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాలం మాట్లాడుతూ సమాజంలో పెద్దవారిని, వృద్ధులను గౌరవించాలని, వారి ఆశీర్వాదాలు తీసుకోవాలన్నారు. అనంతరం వృద్ధులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు వెంకట్‌రెడ్డి, భాస్కర్, కృష్ణయ్య గౌడ్, మల్లికార్జున్, నర్సిములు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్స్‌కు సన్మానం

ఊట్కూర్, ఆగస్టు 21: జాతీయ సీనియర్ సిటిజన్స్ డే సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ ఊట్కూర్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం వయో వృద్ధులను శాలువాలతో సత్కరించారు. గ్రామాభివృద్ధికి వయో వృద్ధులు చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పీఏసీసీఎస్ చైర్మన్ బాల్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ సూర్యప్రకాశ్‌రెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వంశీ నచికేతన్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, హన్మంతు, శంకర్, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

23న జాతీయ అంతరిక్ష దినోత్సవం

నారాయణపేటరూరల్, ఆగస్టు 21: జిల్లాలోని అన్ని పాఠశాలల్లో ఈనెల 23న శుక్రవారం విక్రమ్ ల్యాండర్ ప్రజ్ఞాన్ రోవర్ జాబిలి దక్షిణ ధృవంపై గత ఏడాది విజయవంతంగా దిగినందుకు గుర్తుగా ప్రధాని పిలుపు మేరకు మొదటి అంతరిక్ష దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని డీఈవో అబ్దుల్‌గని తెలిపారు. చిత్రలేఖనం, వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించి, మెయిల్ ఐడీలో హెచ్.ఎంలు జిల్లా సైన్స్ అధికారికి పంపించాలన్నారు.

చట్టాలపై అవగాహన ఉండాలి

నారాయణపేటరూరల్, ఆగస్టు 21: చట్టాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి కం సెక్రటరీ జి.శ్రీనివాస్ అన్నారు. నారాయణపేట మండలం సింగారంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కం లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీపీ సురేశ్, ఎల్ఈడీ నాగేశ్వరి మాట్లాడుతూ కుటుంబ సమస్యలు ఉంటేటోల్‌ఫ్రీ నెంబర్ 15100కు ఫోన్ చేయాలన్నారు. కార్యక్రమంలో గ్రామ ప్రత్యేకాధికారి వెంకటేశ్వరప్రసాద్, కార్యదర్శి శ్రీనివాస్, ఎస్సై వెంకటేశ్వర్లు, ఏఎస్సై ఆంజనేయులు, హాజమ్మ పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫర్లకు దరఖాస్తుల ఆహ్వానం

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, ఆగస్టు 21: మహబూబ్‌నగర్ జిల్లా సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కస్తుర్బాగాంధీ బాలికా విద్యాలయాల్లో తాత్కాలికంగా, కాంట్రాక్టు పద్ధతిన పనిచేస్తున్న సిబ్బంది నుంచి స్థానచలానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీఈవో బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈనెల 22 గురువారం నుంచి శుక్రవారం వరకు దరఖాస్తులు సమర్పించాలని, స మగ్ర వివరాలకు వెబ్‌సైట్ http://schooledu. telangana. gov.in/ISMS/ను సంప్రదించాలని పేర్కొన్నారు.

ఎన్ఎంఎంఎస్‌కు..

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, ఆగస్టు 21: నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్షకు 2024-25 విద్యా సంవత్సరంలో 8వ తరగతి విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీఈవో రవీందర్ బుధవారం ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ఎయిడెడ్, స్థానిక సంస్థల పాఠశాలల్లో చదువుతూ తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.3.50లక్షలు మించని విద్యార్థులు ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు అన్నారు. ఓసీ, బీసీ విద్యార్థులు రూ.100, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగ విద్యార్థులు రూ.50 ఆన్‌లైన్‌లో చెల్లించి, సంబంధిత దస్త్రాలు పాఠశాల హెచ్ఎంకు అందజేయాలన్నారు. వివరాలకు www.bse.telangana.gov.inసైట్‌ను సందర్శించవచ్చని తెలిపారు.

సంకల్పం ఉంటే విజయం సొంతం

- సివిల్స్ జాతీయ స్థాయి 3వ ర్యాంకు విజేత దోనూరు అనన్యరెడ్డి

అనన్యరెడ్డికి జైపాల్‌రెడ్డి స్మారక స్ఫూర్తి అవార్డును బహూకరిస్తున్న జేపీఎన్‌సీఈ చైర్మన్ రవికుమార్

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, ఆగస్టు 21: సాధించాలనే సంకల్పంతో కృషి చేస్తే విజయం మన సొంతమవుతుందని సివిల్ సర్వీసెస్ ఎగ్జామ్2023 ఆల్ ఇండియా మూడో ర్యాంకు విజేత దోనూరు అనన్యరెడ్డి అన్నారు. బుధవారం ధర్మాపూర్ సమీపంలోని జయప్రకాశ్ నారాయణ్ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు స్వాగతోత్సవ, ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. ముఖ్య అతిథిగా అనన్యరెడ్డి హాజరై మాట్లాడారు. సివిల్ సర్వీసెస్ సాధించాలన్నది తన కల అని, అందుకు తగ్గట్లుగానే కష్టపడ్డానని అన్నారు. విద్యార్థులు, యువత ఎవరి అభిరుచికి అనుగుణంగా ఎంచుకున్న రంగంలో పక్కా ప్రణాళికతో ముందడుగు వేయాలన్నారు. ఈ సందర్భంగా జైపాల్‌రెడ్డి స్మారక స్ఫూర్తి ప్రదాన అవార్డుతో పాటు రూ.25వేలు చెక్కును జేపీఎన్‌సీఈ కళాశాల చైర్మన్ రవికుమార్ అందజేశారు. అంతకుముందు కేఎస్.రవికుమార్ మాట్లాడుతూ స్వర్గీయ జైపాల్‌రెడ్డి ప్రోత్సాహంతో ఇంజనీరింగ్ కళాశాల స్థాపించామన్నారు. నేడు ప్రత్యేక స్వయం ప్రతిపత్తి కలిగిన కళాశాలగా గుర్తింపు పొందడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆధునిక, సాంకేతిక విద్యను ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రజలకు అందుబాటులోకి తెచ్చిన ఘనత జేపీఎన్‌సీఈకి దక్కుతుందన్నారు. కార్యక్రమాల్లో కళాశాల ప్రిన్సిపల్ సుజీవన్, డైరెక్టర్ డా.పి.కృష్ణమూర్తి, జేపీఎన్‌సీఈ లెఫ్టినెంట్ కల్నల్ డా.గురురాఘవేంద్రరెడ్డి, ఏఏ, ఎంఎల్‌డీఎస్ హెచ్‌వోడీ డా.ఆదిత్య శ్రీనివాస్, ఈసీఈ హెచ్‌వోడీ డా.రవీందర్, వివిధవిభాగాల హెచ్‌వోడీలు డా.గజలప్ప, డా.పార్థసారథి, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సుశ్రుతలో 'ఆరోగ్యశ్రీ' గుండె ఆపరేషన్లు

- ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్

మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్ గౌడ్

మహబూబ్‌నగర్, ఆగస్టు 21: సుశ్రుత ప్రజావైద్యశాలలో పేదలకు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచితంగా శస్త్రచికిత్సలు, వైద్యం చేయాలనే ఆలోచన రావడం మంచి నిర్ణయమని మహబూబ్‌నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్ గౌడ్ అన్నారు. బుధవారం మహబూబ్‌నగర్‌లోని న్యూటౌన్‌లో గల సుశ్రుత ప్రజావైద్యశాలలో గుండెకు సంబంధించిన శస్త్రచికిత్సలు రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత సేవల కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండె జబ్బులతో చాలామంది పేదలు ఇబ్బందులు పడుతున్నారని, ఖర్చుతో కూడిన వైద్యం చేయించుకోలేక ప్రాణాలు కోల్పోతున్నారని, అలాంటి వారికి ఈ ఆస్పత్రిలో వైద్యం లభించే అవకాశం కల్పించడం వల్ల ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఐఎంఏ అధ్యక్షుడు డా.రామ్మోహన్ మాట్లాడుతూ దవాఖాన డైరెక్టర్ డా.ప్రతిభ మధుసూదన్‌రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో నిమ్స్ కార్డియాలజీ డాక్టర్ అమరేశ్, డాక్టర్లు శామ్యూల్, పీపీ బెక్కెరి జనార్దన్, కార్డియాలజీ భరత్‌కుమార్, జీవన్, విజయ్‌కాంత్, మహేశ్‌బాబు పాల్గొన్నారు.

రేపు గిరిజన గురుకులంలో స్పాట్ అడ్మిషన్లు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, ఆగస్టు 21: మహబూబ్‌నగర్ జిల్లాలోని టీజీ టీడబ్ల్యూయూ ఆర్‌జేసీ జడ్చర్ల గురుకుల విద్యాలయంలో ఇంటర్మీడియట్‌లో 2024-25 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు ఈనెల 23న స్పాట్ అడ్మిషన్లు చేపడుతున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ బి.రజిని రాగలత బుధవారం ప్రకటనలో తెలిపారు. ఎంఈసీ, సీఈసీ ప్రథమ సంవత్సరంలో చేరాలనుకునే వారు 23న శుక్రవారం ఉదయం 10గంటలకు ధర్మాపూర్ సమీపంలోని ఆల్‌మదీన క్యాంపస్‌కు విద్యార్హత ధ్రువపత్రాలతో రావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 8333925369ను సంప్రదించాలని పేర్కొన్నారు.

భారత్ బంద్ ప్రశాంతం

మాగనూర్‌లో మాట్లాడుతున్న బహుజన సమాజ్ పార్టీ నాయకులు

మాగనూర్, ఆగస్టు 21: బహుజన సమాజ్‌పార్టీ మాగనూరు మండలాధ్యక్షుడు సగరం రమేశ్ ఆధ్వర్యంలో భారత్ బంద్ కార్యక్రమం భాగంగా విద్యాసంస్థలు, దుకాణాల బంద్ నిర్వహించారు. బీఎస్పీ నాయకులు వాకిటి ఆంజనేయులు అసెంబ్లీ ఇన్చార్జ్ పాలెం వెంకటయ్య మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ వర్గీకరణ పేరుతో దళితులకు రాజ్యాధికారానికి దూరం చేస్తున్నారు. కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజేషన్ సెక్రెటరీ బండారి చంద్రశేఖర్, మక్తల్ పట్టణ అధ్యక్షుడు పరశురామ్, మాలల ఐక్యవేదిక జిల్లా నాయకులు బైరంపల్లి నారాయణ, బీఎస్పీ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, మాలమహానాడు నాయకులు భాస్కర్ రాఘవేంద్ర, ఆంజనేయులు, బచ్చి రాము ఉన్నారు.

ఎస్సీ వర్గీకరణను వెనక్కి తీసుకోవాలి

మహమ్మదాబాద్, ఆగస్టు 21: సుప్రీం కోర్టు ఇచ్చిన ఎస్సీ వర్గీకరణను వెనక్కి తీసుకోవాలని జాతీయ మాలల ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపాల్ అన్నారు. భారత్ బంద్ పిలుపు మేరకు బుధవారం మండలంలో విద్యాసంస్థలు, వ్యాపార సంస్థలను బంద్ చేశారు. కార్యక్రమంలో సం ఘం జిల్లా ఉపాధ్యక్షుడు దస్తయ్య నాయకులు రంగయ్య, కేశవులు, దాసు, వెంకటయ్య, బాలరాజ్, బాలయ్య, రాకేశ్, చరణ్, కురుమయ్య పాల్గొన్నారు.

దామరగిద్దలో..

దామరగిద్ద, ఆగస్టు 21: ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా దామరగిద్దలో బుధవారం నిర్వహించిన భారత్‌బంద్‌లో మాలల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు గ్యాంగ్ హన్మంతు మాట్లాడుతూ ఎస్సీల మధ్య చిచ్చుపెట్టడం సరికాదన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలు, కళాశాలలు బైకాట్ నిర్వహించగా, ప్రధాన రోడ్డుపై ధర్నా చేశారు. కార్యక్రమంలో రాములు, ఎంబీ హన్మంతు, తమ్మప్ప, మన్నె భీంశప్ప, మొగులప్ప ఉన్నారు.

పేదల సంక్షేమానికి కృషి చేస్తా

వెంకటేశ్వర్‌రెడ్డి ఘాట్ వద్ద నివాళులర్పిస్తున్న పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి

ధన్వాడ, ఆగస్టు 21: తన తండ్రి స్వర్గీయ చిట్టెం వెంకటేశ్వర్‌రెడ్డి ఆశయ సాధన, పేదల సంక్షేమానికి కృషి చేస్తానని నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో చిట్టెం వెంకటేశ్వర్‌రెడ్డి జయంతిని పురస్కరించుకొని ఆయన ఘాట్ వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో డీసీసీ మాజీ అధ్యక్షుడు శివకుమార్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ వెంకట్‌రాంరెడ్డి, నాయకులు సదాశివరెడ్డి, బండి వేణుగోపాల్, సూర్యమోహన్‌రెడ్డి, రహమాన్‌ఖాన్, లక్ష్మయ్యగౌడ్, రాఘవేందర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, సత్యారెడ్డి పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలి

మరికల్, ఆగస్టు 21: గతంలో సొంత ప్లాట్ ఉన్నవారు ఎల్ఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకున్నవారు తమ దరఖాస్తు ఫారాలతో మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవోను, తాసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐని, గ్రామ కార్యదర్శిని కలిసి ఎల్ఆర్ఎస్‌ను చేసుకోవాలని ఎంపీడీవో పావని బుధవారం ప్రకటనలో తెలిపారు.

నార్కొటిక్ అండ్ డ్రగ్స్ పై అవగాహన

మాగనూరు ఆగస్టు 21: మండల కేంద్రంలోని జూనియర్ కళాశాల విద్యార్థులకు నార్కొటిక్స్ అండ్ డ్రగ్స్‌పై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై అశోక్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు లోనుకాకుండా ఉండాలని, ఉన్నత విద్యనభ్యసించి బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ఉమేశ్‌గౌడ్ కానిస్టేబుల్స్ సాయికుమార్ కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

యూజీ, పీజీ పరీక్షలకు 33మంది గైర్హాజర్

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, ఆగస్టు 21: పాలమూరు విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న యూజీ, పీజీ పరీక్షలకు బుధవారం 33మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. యూజీ 3వ సంవత్సరం పరీక్షలకు 101మందికి 93మంది హాజరయ్యారు. పీజీ సెమిస్టర్4 పరీక్షలకు 685 మందికిగాను 652మంది హాజరయ్యారని పీయూ పరీక్షల నిర్వహణ అధికారి డా.రాజ్‌కుమార్ పేర్కొన్నారు.

ఎఫ్‌డీపీ బ్రోచర్ విడుదల

బ్రోచర్ ఆవిష్కరిస్తున్న మధుసూదన్‌రెడ్డి, జిమ్మికార్టన్

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, ఆగస్టు 21: ఆర్థికశాస్త్రంలో నూతన పోకడలు, దేశాభివృద్ధిలో అర్థశాస్త్రం ప్రాముఖ్యత తదితర అంశాలపై వచ్చే నెల 25 నుంచి 27వరకు ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం (ఎఫ్‌డీపీ) నిర్వహిస్తున్నట్లు పీయూ ఇన్‌చార్జి రిజిస్ట్రార్ డా.మధుసూదన్‌రెడ్డి తెలిపారు. బుధవారం పీయూ వీసీ ఛాంబర్‌లో ఆర్థికశాస్త్ర విభాగాధిపతి, కన్వీనర్ డా.జిమ్మికార్టన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రీసెర్చ్ మెథడాలజీ ఫర్ ఫ్యాకల్టీ మెంబర్స్ ఎఫ్‌డీపీకు సంబంధించిన బ్రోచర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ ఈ అవకాశాన్ని ఉమ్మడి పాలమూరులోని అన్ని డిగ్రీ కళాశాలల అధ్యాపకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్థిక శాస్త్రం విభాగాధిపతి డా.జిమ్మికార్టన్, ఎస్సీ, ఎస్టీ సెల్ డైరెక్టర్ డా.నాగం కుమారస్వామి, అధ్యాపకులు డా.వెంకటరాఘవేందర్, డా.శివలింగం, రాజునాయక్, డా.ఎస్ఎన్.అర్జున్‌కుమార్, డా.శ్రీధర్‌రెడ్డి, డా.ప్రభాకర్‌రెడ్డి, డా.సైలస్, గాలెన్న, పీయూ పీఆర్వో రవికుమార్ పాల్గొన్నారు.

సిబ్బందిని అభినందించిన ఆర్టీసీ ఆర్ఎం

మాట్లాడుతున్న ఆర్ఎం శ్రీదేవి

మహబూబ్‌నగర్ అర్బన్, ఆగస్టు 21: ఈనెల 19, 20తేదీల్లో మహబూబ్‌నగర్ రీజియన్ పరిధిలో ఆర్టీసీకి అత్యధిక ఆదాయం సమకూర్చిన ఉద్యోగులను ఆర్ఎం శ్రీదేవి బుధవారం అభినందించి, మిఠాయిలు పంచారు. ఇదే స్ఫూర్తితో ముందుకెళ్లాలని చెప్పారు.

ఘనంగా పోచమ్మ బోనాలు

బోనాలతో పోచమ్మ ఆలయానికి వెళ్తున్న మహిళలు

బాలానగర్, ఆగస్టు 21: మండల కేంద్రంలో బుధవారం బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి ఉపవాస దీక్షలు చేసిన మహిళలు, యువతులు భవానీమాత, పోచమ్మ ఆలయాలకు బోనాలు సమర్పించారు. సాయంత్రం అందంగా అలంకరించిన బోనాలతో మండలకేంద్రంలోని రచ్చకట్ట నుంచి బయలుదేరిన మహిళలు బొడ్రాయి వద్ద పూజలు చేశారు. అనంతరం డప్పుచప్పుళ్లు, మేళాలతో ఊరేగింపుగా బయలుదేరి భవానీమాత, చిన్న చెరువు సమీపంలోని పోచమ్మ ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బోనాలను అమ్మవార్లకు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఆచారి, వెంకటేశ్వర్‌రెడ్డి తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

రుణమాఫీపై నిబంధనలు తొలగించాలి

నారాయణపేట టౌన్, ఆగస్టు 21: రుణమాఫీపై ప్రభుత్వం విధించిన నిబంధనలు తొలగించాలని బీకేఎస్ జోనల్ కార్యదర్శి వెంకోబా డిమాండ్ చేశారు. బుధవారం బీకేఎస్ ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్ కార్యక్రమం నిర్వహించారు. కలెక్టరేట్ కార్యాలయ అధికారికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బాలప్ప, సహాయ కార్యదర్శి ప్రభుమిస్కిన్, పట్టణ అధ్యక్షుడు వెంకటప్ప, వివిధ మండలాల అధ్యక్షులు ప్రతాప్‌రెడ్డి, అనంతరెడ్డి, రాజు, ప్రవీణ్, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.